తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209

వరంగల్ సంపుటి : 2 సంచిక : 150 సోమవారం 1 - 07 - 2024 పేజీలు : 08 వెల : 5

### స్మార్ట్ సిటీ మిషన్

# గడువు పొడిగించిన కేంద్రం

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు: స్మార్ట్ సిటీ మిషన్ను 2025 మార్చి వరకు పొడిగించేందుకు కేంద్రం అంగీకరించింది. సీఎం రేవంత్రెడ్డి వినతికి సానుకూలంగా స్పందించిన కేంద్రం.. ఈ పథకం పనుల గడువును పొడిగించింది. దిల్లీ సిఎం పర్యటనలో భాగంగా ఈనెల 24న సీఎం రేవంత్రెడ్డి కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్లాల్ ఖట్టర్ను కలిశారు. స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితినివచ్చే ఏడాది జూన్ వరకు పొడిగించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ గత ఒప్పందం ప్రకారం స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితి ఈ నెలాఖరుతో ముగియనుంది. రాష్ట్రంలో వరంగల్, కరీంనగర్ నగరాల్లో స్మార్ట్ మిషన్ పనులు కొనసాగుతున్నాయి. వరంగల్ లో ఇప్పటి వరకు 45 శాతం పనులు పూర్తి కాగా.. రూ.518 కోట్లతో మరో 66 పనులు కొనసాగుతున్నాయి. కరీంనగర్లో 25 పనులు పూర్తి కాగా.. రూ.287 కోట్లతో 22 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఈపనులు పూర్తయ్యే వరకు మిషన్ గడువు పొడిగించాలని కేంద్రాన్ని సీఎం కోరారు. స్పందించిన కేంద్రం 2025




మార్చి 31వరకు పొడిగిస్తూరాష్ట్రానికి లేఖ రాసింది. ఇప్పటికే నిధులు కేటాయించి ఆమోదించిన పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, కొత్త పనులు ఉండవని లేఖలో పేర్కొంది. జరుగుతోన్న పనులకు సంబంధించిన నిధులను ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ పద్ధతిలో విడుదల చేస్తామని తెలిపింది.

## కేంద్ర మంత్రికి,సిఎం రేవంత్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎంపి కావ్య



స్మార్ట్ సిటీ మిషన్ ను 2025 మార్చి వరకు పొడిగించేందుకు కేంద్రం ఆమోదం తెలపడం పట్ల వరంగల్ ఎంపి కడియం కావ్య హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కేంద్ర హౌసింగ్ మరియు పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి, తెలంగాణ పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కృతజ్ఞతలు తెలిపారు.కాగా ఈ నెల 24న ఢీల్లీలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి స్మార్ట్ సిటీ మిషన్ కింద చేపట్టిన పనులు కొన్ని పూర్తి చేయగా, చాలా వరకు పెండింగ్ లో ఉన్నందున కాలపరిమితిని మరో ఏడాది వరకు పొడిగించాలని ఎంపీ డా.కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. ఇక వరంగల్ ప్రజలకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందనున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో వరంగల్ నగరాన్ని స్మార్ట్సిటీ పథకంలో భాగంగా మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.

### డీఎస్ భౌతిక కాయానికి

# నివాళులు అర్పించిన సీఎం రేవంత్

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డీ శ్రీనివాస్ భౌతిక కాయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఆది వారం ఉదయం నిజామాబాద్లోని డీఎస్ నివాసానికి చేరుకున్న సీఎం రేవంత్.. ఆయన పార్థీవదేహాన్ని సందర్శించారు. నివాళులర్పించి.. డీఎస్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్.. కాంగ్రెస్ పార్టీకి డీఎస్ చేసిన సేవలను స్మరించుకున్నారు.



కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్త డీఎస్ అని పేర్కొన్నారు. వివిధ హెూదాల్లో పనిచేసిన డీఎస్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో డీఎస్ చొరవ చాలా ఉందన్నారు. సోనియా గాంధీని ఒప్పించడంలో కీలకంగా పని చేశారని సీఎం చెప్పారు.

2లో

### కొత్త చట్టాలపై

# సుప్రీంకోర్టు కెళతాం : వినోద్ కుమార్



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలపై బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. జులై 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త చట్టాల వల్ల బాధితులే ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. వీటిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించారు వినోద్. ఇదే అంశంపై ఆదివారం నాడు మీడియాతో మాట్లాడిన వినోద్ కుమార్.. క్రిమినల్ లా కు సంబంధించిన మూడు కీలక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. వాటి స్థానంలో జులై 1 నుంచి దేశంలో మూడు కొత్త చట్టాలు అమల్లోకి వస్తాయని చెప్పారు. గతేడాది ఆగస్టులో ఈ మూడు బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిందని.. స్టాండింగ్ కమిటీ సభ్యులు బిల్లులకు అనేక సూచనలు చేశారన్నారు. అయితే, మోదీ ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదని.. వారు తెచ్చిన బిల్లులనే ఆమోదించుకున్నారని వినోద్ ఆరోపించారు. ఈ చట్టాల వల్ల బాధితులకు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు.ఈ చట్టాలను జూలై 1నుంచి అమలులోకి తెస్తున్నారని చెప్పిన వినోద్ కుమార్.. ఇండియన్ పీనల్ కోడ్ ఏది నేరమో చెబుతోందన్నారు. కానీ, ఇండియన్ పీనల్ కోడ్ పేరును మార్చి భారతీయ న్యాయ సన్నిహిత అని పెట్టారన్నారు. భారతీయ నాగరిక సంహిత అని పేరు పెట్టారని తెలిపారు. కొత్త చట్టాల పేర్లు దక్షిణ భారత రాష్ట్రాల భాషకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. హిందీ, సంస్కృత భాషను తమపై ఎందుకు రద్దుతున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని వినోద్ కుమార్ ప్రశ్నించారు. ఈ కొత్త చట్టాలను నిలుపుదల చేయాలనివినోద్డిమాండ్ చేశారు. బ్యూరోక్రసి ద్వారా పొందించిన

2లో

### ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన

# జనరల్ ఉపేంద్ర ద్వివేది



ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : భారత ఆర్మీ స్టాఫ్ చీఫ్‌గా జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. 2022 మేలో జనరల్ మనోజ్ పాండే ఆర్మీ చీఫ్ గా బాధ్యతలు చేపట్టగా.. ఆయన ఇటీవలే రిటైర్ అయ్యారు. ద్వివేది ఇదివరకు ఆర్మీ స్టాఫ్ చీఫ్‌గా పని చేశారు. పరమ విశిష్ట, అతి విశిష్ట సేవా పతకాలు, 3 జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్‌ఛార్జ్ కమెండేషన్ కార్డ్‌లు ఆయన్ని వరించాయి. ద్వివేది మధ్యప్రదేశ్ నివాసి. ఆయన రేవాలో సైనిక్ స్కూల్‌లో చదువుకున్నారు.1981 జనవరిలో నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరారు. 1984 డిసెంబర్‌లో జమ్ముకశ్మీర్ రైఫిల్స్18వ బెటాలియన్‌లో నియమితులయ్యారు. తరువాత కశ్మీర్ లోయలో కమాండర్‌గా విధులు

2లో



### కేంద్ర మంత్రి బండి సంజయ్

# హాట్ కామెంట్స్

హైదరాబాద్, జూన్ 30: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌చేసిన పనులనే కాంగ్రెస్ చేస్తోందని విమర్శించారు. ఆదివారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ దుర్మార్గాలకు పాల్పడుతోందని ఆరోపించారు.

2లో

### సీఎం ఎవరిపై ప్రేమ చూపిస్తున్నారో

# అర్థమౌతోంది: వినయ్ భాస్కర్

హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు : బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించడం సంతోషకరమని, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ( సీఎం మొక్కుబడిగా పరిశీలించారని, కొన్ని నిమిషాలు మాత్రమే అక్కడ ఉన్నారని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన హనుమకొండలో మీడియాతో మాట్లాడుతూ.. నిన్న (శనివారం) సీఎం సామాన్యుల గోడు వినకుండా వెళ్లిపోయారని, ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి దగ్గర సీఎం మాట్లాడకుండా... ఓ ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభం దగ్గర సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు..



ముఖ్యమంత్రి ఎవరిపై ప్రేమ చూపిస్తున్నారో అర్థమౌతోందన్నారు. ఎంజీఎం ముందు నుంచే సీఎం వెళ్లినా.. దాన్ని పరిశీలించలేదని విమర్శిం చారు. బీఆర్ఎస్ చేసిన పనులకే తాము చేసినట్టు ఫోటోలకు ఫోజులి

2లో

# కిషన్ రెడ్డి మోదీని మించి పోయాడు

ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్టేట్మెంట్లు చూస్తే అబద్ధాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మించిపోయారని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. ఎంఎండీఆర్ పేరుతో చట్టం ఏర్పాటు చేసి ఆ గనులను ప్రైవేట్ సంస్థలకు విక్రయిస్తున్నారన్నారు. బీజేపీ ఆలోచనలు ఉన్న బొగ్గు గనుల జోలికి వెళ్లమని, కొత్త బొగ్గు గనులను విక్రయించేలా ఉందని విమర్శలు చేశారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ మహాసభలను

2లో



# సంపాదకీయం

## తొలి రిటైర్మెంట్ అనౌన్స్ చేసిన కోహ్లీ!

ఏళ్లకు ఏళ్లుగా ఎదురు చూస్తున్న రోజు రావటమే కాదు.. ప్రపంచకప్ మరోసారి సొంతం చేసుకోవాలన్న వంద కోట్లకు పైగా భారతీయుల కల నెరవేరింది. టీ20 వరల్డ్ కప్ ను సొంతం చేసుకున్న టీమిండియా ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న వేళ.. అనూహ్యంగా టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటన చేశారు. అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ల నుంచి తాను రిటైర్ అవుతున్నట్లు ప్రకటించి.. అంతటి ఆనందంలో గుండెల్లో మంట పుట్టించాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ఏడు పరుగుల తేడాతో అద్భుత విజయాన్ని సాధించిన టీమిండియా 2024 టీ20 వరల్డ్ కప్ విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో పెద్దగా రాణించని విరాట్ కోహ్లీ కీలకమైన ఫైనల్ మ్యాచ్ లో చెలరేగిపోయారు. అతడు సాధించిన స్కోరే.. టీమిండియా విజయానికి కీలకమైంది. 59 బంతుల్లో 76 పరుగులు సాధించారు. ఇందులో రెండు సిక్సులు (12), ఆరు ఫోర్లు (24) పరుగులు ఉన్నాయి. అంటే.. అతను ఆడిన 59 బంతుల్లో 76 పరుగులు సాధిస్తే.. ఆ స్కోర్ లో కేవలం ఎనిమిది బంతుల్లోనే 36 పరుగులు చేయటం గమనార్హం. అంటే.. అతను సాధించిన 76 పరుగుల్లో సగానికి పైగా పరుగులు అతను ఎదుర్కొన్న మొత్తం బంతుల్లో 13 శాతం మాత్రమే. అవకాశం లభించిన ఏ బంతిని అతను వదిలిపెట్టలేదు. మ్యాచ్ ముగిసిన తర్వాత మాట్లాడిన కోహ్లీ.. తన అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించారు. “ఇది నా చివరి టీ20 ప్రపంచ కప్. మేం సాధించాలనుకున్నది ఇదే. భారత్ తరఫున ఇదే నా చివరి టీ20. నేనీ ప్రపంచ కప్ గెలవాలని కోరుకున్నా. ఇది ఓపెన్ సీక్రెట్. ఒకవేళ వరల్డ్ కప్ సాధించకున్నారిటైర్మెంట్ ప్రకటించేవాడిని. తర్వాతి తరానికి అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతోనే నేను వెనక్కి తగ్గుతున్నా” అంటూ తన అంతర్జాతీయ టీ20 మ్యాచ్ లకు రిటైర్మెంట్ ప్రకటించారు. ఐసీసీ టోర్నమెంట్ ను సొంతం చేసుకోవటానికి తాము చాలా కాలం నుంచి వెయిట్ చేస్తున్న విషయాన్ని గుర్తు చేసిన కోహ్లీ.. తాను ఆరు ప్రపంచకప్ టోర్నీలను ఆడితే.. రోహిత్ శర్మ తొమ్మిది టీ 20 ప్రపంచకప్ లు ఆడిన విషయాన్ని ప్రస్తావించారు. ఎమోషన్లను నియంత్రించుకోవటం కష్టంగా ఉందన్న కోహ్లీ.. ఇది అద్భుతమైన రోజుగా అభివర్ణించారు. కోహ్లీ విషయానికి వస్తే అతనో అరుదైన రికార్డును క్రియేట్ చేశారు. అదేమంటే.. వన్డే ప్రపంచకప్.. టీ20 వరల్డ్ కప్ ను సాధించిన అతి కొద్ది మంది భారత క్రికెటర్లలో కోహ్లీ ఒకరుగాచెప్పాలి. 2011లో టీమిండియా వన్డే ప్రపంచ కప్ ను సాధించిన జట్టులో ఉన్న కోహ్లీ.. తాజాగా 2024లో టీ20 వరల్డ్ కప్ ను సాధించిన జట్టులోనూ సభ్యుడిగా ఉండటం తెలిసిందే. తన కెరీర్ మొత్తంలో 125 టీ20లు ఆడిన కోహ్లీ 48.69 సగటుతో మొత్తం 4188 పరుగులు చేశారు. పొట్టి ప్రపంచ కప్ సాధించిన ఆనందంతో పాటు.. అంతర్జాతీయ టీ20లలో కోహ్లీను ఇక చూడలేమన్న వేదన మిగిలిన పరిస్థితి.

## తమిళనాడులో జరిగిన జాతీయ పన్నుల సదస్సులో పాల్గొన్న వుల్లిబోయిన సైదులు







**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : ఆదివారం నాడు తమిళనాడు రాష్ట్రంలోని నమ్మకల్ ఈరోడ్ నందు జరిగిన జాతీయ పన్నుల సదస్సులో తెలంగాణ ప్రతినిధులుగా పాల్గొన్న ఖమ్మం జిల్లా నుండి అఖిలభారత పన్ను సలహాదారుల సమాఖ్య దక్షిణ విభాగం జాయింట్ సెక్రెటరీ వుల్లిబోయిన సైదులు, సభ్యులైన నగేష్ రంగి, గంగుల నాగేశ్వర్రావ్, నల్లమోతు రామకృష్ణ మరియు బృందం. ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నులకు సంబంధించిన మరియు 53వ జీఎస్టీ కౌన్సిల్ లోని పలు నిర్ణయాలపై ఈ సదస్సు నిర్వహించారు. సదస్సు లో చైర్మన్ రామరాజు శ్రీనివాస్ మేనేజింగ్ కమిటీ తదితరులు హాజరైనారు...

## ఎస్ఐవో ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఫలస్తీనాకు సంఘీభావంగా ర్యాలీ




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఫలస్తీనాకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం స్థానిక షాదిఖాన నందు నిర్వహించిన ముగింపు సమావేశంలో ఎస్ ఐ ఓ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ హఫీజ్ మాట్లాడుతూ గాజాపై ఇజ్రాయిల్ దాష్టీకాన్ని తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయిల్ గాజాలో సృష్టిస్తున్న మారణహోమం 21వ శతాబ్దంలో మానవాళిపై జరిగిన అత్యంత అనాగరికమైన చర్య అని, వేలాది ముక్కుపచ్చలారని పసివారిని సైతం బలి తీసుకున్న రక్తపిశాచిగా నెతన్యాహు చరిత్రలో మిగిలిపోతాడని అన్నారు. గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణహోమానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో తీవ్రంగా నిరసన తెలియజేస్తున్నాయని. గాజాపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలని ఎస్ఐవో డిమాండ్ చేస్తుంది అన్నారు. ఈ సమావేశంలో ఎస్ ఐ ఓ రాష్ట్ర పి ఆర్ మీడియా సెక్రెటరీ పైసల్ ఖాన్, క్యాంపస్ సెక్రెటరీ తాజుద్దీన్, జిల్లా అధ్యక్షులు ఆమెరు ఉసామా, పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ హాలీం జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, అబ్రార్ అలీ, షేక్ యం పి జె జిల్లా అధ్యక్షులు ఖాసిం మరియు ఎస్ఐవో సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఎస్ఐవో సభ్యులు ఫలస్తీనాకు సంఘీభావంగా ప్లకార్డులు ప్రదర్శించారు.







## సీఎం ఎవరిపై ప్రేమ చూపిస్తున్నారో అర్థమౌతోంది: వినయ్ భాస్కర్

స్తున్నారని, స్థానిక ప్రజా ప్రతినిధులు ఒక్కరూపాయి కూడా కొత్తగా నిధులు తేలేదని ఆరోపించారు. ప్రభుత్వం ప్రతీకార చర్యలకు దిగుతోందని, మాపై అక్రమ కేసులు పెడుతున్నారని వినయ్ భాస్కర్ విమర్శించారు.

## కొత్త చట్టాలపై సుప్రీంకోర్టు కెళతాం : వినోద్ కుమార్

చట్టాలను బలవంతంగా ప్రజలపై రుద్దుతున్నారని విమర్శించారు. కొత్త చట్టంలో కంప్లైంట్ వస్తే విచారణ పేరుతో 15రోజుల వరకు %ఖీ×=% చేయకుండా కాలయాపన చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు వినోద్. అంతేకాదు.. ఈ చట్టం వల్ల బాధితుడికి అన్యాయం జరుగుతుందని.. రిమైండ్ చేసి 14రోజుల లోపు పోలీస్ కష్టడికి తీసుకునే చట్టాన్ని 90రోజులకు పెంచారన్నారు. కొత్త చట్టాల్లో అనేక లోపాలు ఉన్నాయన్నారు. ఈ కొత్త చట్టాల వల్ల పోలీస్ పవర్స్ మరింత పెరుగుతాయని.. వాటిని పోలీసులు దుర్వినియోగం చేసే అవకాశం ఉందన్నారు. అందుకే.. ఈ చట్టాలపై సోమవారం నాడు సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేస్తున్నామని వినోద్ కుమార్ తెలిపారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్

కాంగ్రెస్ ఎమ్మెల్యేలకే నిధులు వస్తున్నాయని.. బీజేపీ ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు నిధులు ఇవ్వడం లేదని కేంద్ర మంత్రి ఆరోపించారు. తాము కూడా అలాగే వ్యవహరిస్తే.. తెలంగాణ అభివృద్ధి జరగదని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎంపీలకు తాము నిధులు ఇవ్వకపోతే ఏం చేస్తారని ప్రశ్నించారు బండి సంజయ్. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వకుండా అవమానిస్తారా? అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. కేసీఆర్ మీద తిరగబడినట్లే కాంగ్రెస్ ప్రభుత్వంపైనా తిరుగుబాటు చేస్తారని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. అందరికీ సమానంగా నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. సింగరేణి విషయంలో బీఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్ నడుస్తోందని వ్యాఖ్యానించారు.

## డీఎస్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన సీఎం రేవంత్

ఆలోచన విధానం, పనితీరు బాగుండడంతోనే రెండుసార్లు పీసీసీ అధ్యక్షుడిగా నియమించారన్నారు. సోనియా గాంధీ స్వయంగా శ్రీను హౌ ఆర్ యూ అని పలకరించే వారన్నారు.

ఆయన కోరిక నెరవేర్చాం..

డీఎస్ తిరిగి కాంగ్రెస్‌లో చేరాలని అనుకుంటున్నట్లు తనను అడిగారని సీఎం రేవంత్ తెలిపారు. ఎలాంటి పదవుల ఆశ లేదని, తన చివరి ఘడియల్లో పార్టీ జెండా తన దేహంపై ఉండాలని అన్నారని గుర్తు చేశారు. ఆ మేరకు నివాళ్ళు అర్పించామని.. డీఎస్ చివరి కోరిక తీర్చామన్నారు సీఎం రేవంత్. అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు చేపట్టామని తెలిపారు. డీఎస్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. విశ్వాసపాత్రుడైన డీఎస్‌ను కోల్పోవడం కాంగ్రెస్‌కు తీరని లోటన్నారు. రాహుల్ గాంధీ ప్రత్యేకంగా తన సానుభూతి తెలిపారని చెప్పారు. డీఎస్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ఎలాంటి స్మృతి కార్యక్రమాలు చేయాలో నిర్ణయిస్తామన్నారు. డీఎస్‌కు నివాళులు అర్పించిన అనంతరం సీఎం రేవంత్ తిరిగి హైదరాబాద్ బయలుదేరారు.

## ఎంతవరకైనా తెగించి కొట్లాడుతాం.. రేవంత్ ప్రభుత్వానికి హరీశ్‌రావు డెడ్‌లైన్



హైదరాబాద్, **తెలంగాణ ముచ్చట్లు** : వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగుల తరుపున రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అసెంబ్లీని స్తంభింపజేస్తామని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గ్రూప్స్, నిరుద్యోగుల డిమాండ్ల సాధన కోసం గాంధీ ఆస్పత్రిలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మోతీలాల్ నాయక్‌ను హరీష్ రావు ఈరోజు (ఆదివారం) పరామర్శించారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులతో చర్చ జరపాలని.. ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వచ్చి మోతీలాల్ నాయక్‌తో మాట్లాడాలని, వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

**ప్రభుత్వంపై తెగించి కొట్లాడుతాం..**

ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే దాకా నిరుద్యోగుల తరఫున బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని.. ఎంతవరకైనా తెగించి కొట్లాడుతామని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు బీఆర్ఎస్ పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. మోతీలాల్ నాయక్ దీక్ష విరమించాలని మీడియా సాక్షిగా విజ్ఞప్తి చేశారు. వారితో కలిసి ప్రభుత్వంపై పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. మోతీలాల్‌కు ఏం జరగక ముందే ప్రభుత్వం తక్షణ స్పందించాలని.. అతని ఆరోగ్యం పట్ల ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని వివరించారు. టీజేఎస్, ప్రొ. కోదండరాం పిల్లల హక్కుల పట్ల పూర్తి బాధ్యత తీసుకోవాలని కోరారు. హామీలు అమలు చేసే విధంగా ముందుకు రావాలని హరీశ్‌రావు చెప్పారు.

**మోతీలాల్ నాయక్ దీక్ష విరమించాలి..**

“మోతీలాల్ నాయక్ ఏడు రోజుల నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేకపోవడం దురదృష్టకరం. మోతీలాల్ దీక్ష విరమించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన అందరం కలిసి కోరాం. ఇది ఒక్కడి పోరాటం కాదు తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది నిరుద్యోగుల పక్షాన పోరాటం అన్నారు. ప్రభుత్వం దిగివచ్చే దాకా దీక్ష విరమించనని చెప్పారు. పదేపదే కన్విన్స్ చేసే ప్రయత్నం చేశాం. అందరం కలిసి పోరాటం చేద్దాం, మేము మీ వెంట ఉన్నాం, ప్రాణం ముఖ్యం, తండ్రి లేని వాడివని కన్విన్స్ చేసే ప్రయత్నం చేశాం. కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ చూపించి నిరుద్యోగులను వాడుకొని వదిలిపెట్టింది. ఎన్నికలు అయిపోయాక నిరుద్యోగుల గుండెల మీద తన్నుతోంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. ఓడదాటే దాకా ఓడ మలన్న ఓడ దాటిన తర్వాత బోడి మల్లన్న అన్నట్లు ఉంది. ఆనాడు నిరుద్యోగుల కోసం ప్రొఫెసర్ కోదండరాం, రియాజ్, బలమూరి వెంకట్, మురళి, రేవంత్ రెడ్డి అశోక్ నగర్‌లో కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరిగారు. బస్సు యాత్రలు చేశారు. రాహుల్ గాంధీని అశోక్ నగర్‌కు తీసుకొచ్చి హామీలు చేయించారు” అని హరీశ్‌రావు గుర్తుచేశారు.

## కిషన్ రెడ్డి మోదీని మించి పోయాడు

ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ....బీజేపీ, కేసీఆర్ రెండు ఒక్కటే, కేసీఆర్ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని సెటైర్లు చేశారు.కేసీఆర్ ఇప్పుడు పోరాటం చేస్తామని చెబుతున్నారని.. పోరాటాలు చేసేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమేనని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ పోరాటాలకు రోడ్ల మీదకు రావాలని, లేకుంటే అది తమ పోరాటం కాదని చెప్పారు. ఒరిస్సా, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో బొగ్గు గనులను ప్రభుత్వానికి ఇచ్చారని గుర్తుచేశారు, కిషన్ రెడ్డి మోదీతో మాట్లాడి తెలంగాణలో ప్రైవేట్ వ్యక్తుల చేతిలో ఉన్న గనులను ప్రభుత్వానికి ఇప్పించేలా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇలాంటి సందర్భంలో దూకుడుగా ఉండాలని. రేపు 5 వ తేదీన కోల్డ్ బెల్ట్‌ని బంద్ చేసి, కలెక్టరేట్లను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. “సీపీఐ బలంగా ఉన్న స్థానాల్లో కాంగ్రెస్ గెలుపొందింది. తమిళనాడ్ వంటి ప్రాంతాల్లో కమ్యూనిస్టుల పట్ల ప్రజల్లో ఉన్న అభిమానన్ని గుర్తించారు. 100 ఏళ్ల వయస్సు కలిగిన పార్టీ లేదు. ఈ నాటికి కమ్యూనిస్టులకు కోట్ల మంది ప్రజలు ఆదరణ చూపెడుతున్నారు. బీజేపీ 400 స్థానాలు దాటాలని చెప్పిందని, 240 స్థానాలకు పడిపోవడం వెనుక కమ్యూనిస్ట్ ల సైద్ధాంతిక పోరాటం ఉందని గమనించాలి. బీజేపీ అనుసరిస్తున్న విధానాలను జనాల్లోకి తీసుకెళ్లడం కమ్యూనిస్ట్ లతోనే సాధ్యం.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- సంపద సృష్టిస్తాం సంపదను ప్రజలకు పంచుతాం**
**- మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం**
**- ఖమ్మంలో స్తంభాద్రి ఆసుపత్రిని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
**- మధిర నియోజకవర్గంలోని చింతకాని, మధిరలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**







**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉపముఖ్యమంత్రి, ఖమ్మం పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించిన అనంతరం మధిర నియోజకవర్గంలోని చింతకాని, మధిర మండలంలోని పలు గ్రామాల్లో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఉపముఖ్యమంత్రి మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన గ్యారెంటీలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్ర సంపద రాష్ట్ర ప్రజలకు చెందాలని తమ ప్రభుత్వం ఈ గ్యారెంటీలను తీసుకువచ్చిందని అన్నారు. గత దశాబ్ద పాలనలో అప్పుల పాలైన తెలంగాణను ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కిస్తున్నామని చెప్పారు. సంపదను సృష్టించి, సృష్టించిన సంపదను ప్రజలకు పంచుతామన్నారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు పోతుందని చెప్పారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఆర్థికంగా ఎదగడానికి క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతను అప్పగించామన్నారు. తెలంగాణలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయబోతున్న మీ సేవ సెంటర్ల నిర్వహణ కూడా మహిళలకు అప్ప చెప్తామని తెలిపారు. మహిళలు ఆర్థిక స్వావలంబన కొరకై తమ ప్రభుత్వం మహిళ స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తుందని వివరించారు.

**ఆసుపత్రి ప్రారంభం, అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

హైద్రాబాద్ ప్రజాభవన్ నుంచి ఉదయం 7 గంటలకు రోడ్డు మార్గాన ఖమ్మంకుహా చేరుకున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఉదయం 11గంటలకు ఆర్‌సిఎం చర్చ్ ఎదురుగా స్థంబాద్రి హాస్పిటల్‌ను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతోహా కలిసి ప్రారంభించారు. ఆసుపత్రి మూడవ అంతస్తులో క్యాత్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. అక్కడి నుంచి చింతకాని మండలం గాంధీనగర్ కు చేరుకొని రూ.175 లక్షలతో గాంధీనగర్ నుంచి బొప్పారంహా వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మధిర మండలం వంగవీడు గ్రామానికి చేరుకొని రూ. 30 కోట్లతో బోనకల్లు- అల్లపాడు- వంగవీడు గ్రామాల వరకు బిటి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.హొచిలుకూరు గ్రామంలోని శివాలయం వద్ద రూ.70 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 285 లక్షలతో చిలుకూరు నుంచి దొడ్డదేవరపాడు బిటి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మధిర మండలం మర్లపాడు గ్రామానికి చేరుకొని రూ. 275 లక్షలతో మర్లపాడు నుంచి పెనుగొలను- సిద్దినేని గూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం మాటూరు గ్రామానికి చేరుకొని రూ. 500 లక్షలతో మాటూరు నుంచి ముస్లీం కాలనీ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి, స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దారి పొడవున ఆయా గ్రామాల ప్రజలు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కు ఘనంగా స్వాగతం పలికారు. ఉపముఖ్యమంత్రి పర్యటనలో వైరా శాసనసభ్యులు రాందాన్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్,ఎస్ఇ పిఆర్ చంద్రమౌళి శ్వరరావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, పి.ఆర్. ఇఇ వెంకటరెడ్డి, మిషన్ భగీరథ ఇ ఇ వాణిశ్రీ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ సిఎండి ఎన్. బలరామ్ కుత్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డు-అవార్డు ప్రదానం చేసిన ప్రముఖ గ్రీన్ మ్యాపుల్ సంస్థ

**-స్వయంగా 18 వేలకు పైగా మొక్కలు నాటి.. 6 జిల్లాల్లో 35 చిన్న అడవులను సృష్టించినందుకు గుర్తింపు**




**భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు :** సింగరేణి సంస్థను పర్యావరణ హిత సంస్థగా మార్చడమే కాకుండా అందరిలోనూ పర్యావరణ స్ఫూర్తిని పెంచేందుకు తానే స్వయంగా 18 వేలకు పైగా మొక్కలు నాటి తెలంగాణలోని 6 జిల్లాల్లో 35 చిన్న అడవులను(మినీ ఫారెస్ట్స్) సృష్టించినందుకు గాను సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండి ఎన్.బలరామ్ కు గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ వారు "ట్రీ మాన్ ఆఫ్ తెలంగాణ "అనే ప్రతిష్టాత్మక అవార్డును ప్రదానం చేశారు. శనివారం రాత్రి హైదరాబాద్ లో నిర్వహించిన గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ -2024 అవార్డుల ప్రదానోత్సవంలో ఆ సంస్థ ఎండీ అశుతోష్ వర్మ, ఎన్టీపీసీ, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ఉన్నతాధికారులు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కు ఈ అవార్డును అందజేశారు. దేశంలో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రభుత్వ రంగ, ప్రైవేట్ రంగ దిగ్గజ కంపెనీలు, అందులోని ప్రభావశీల వ్యక్తులకు గ్రీన్ మ్యాపుల్ వారు ప్రతి ఏడాది ఇటువంటి ప్రోత్సాహక అవార్డులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్.బలరామ్ ఇప్పటికే స్వయంగా 18వేలకు పైగా మొక్కలు నాటారని, సింగరేణి సంస్థ కూడా ఆరు కోట్లకు పైగా మొక్కలు నాటి పర్యావరణానికి మేలు చేస్తున్న సంస్థల్లో అగ్రగామి గా నిలిచిందని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ అధికారిగా ఉన్నత స్థాయిలో తీరిక లేకుండా ఉన్నప్పటికీ పర్యావరణ పరిరక్షణ కోసం ఒక్కడే 18 వేల మొక్కలు నాటి 6 జిల్లాల్లో 35 చిన్న అడవులుగా( మినీ ఫారెస్ట్స్ ) సృష్టించడం దేశంలోనే అత్యంత అరుదని కొనియాడారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి చేస్తున్న తమ సంస్థ నిబంధనల ప్రకారం పచ్చదనాన్ని కాపాడడంతో పాటు స్వచ్ఛందంగా కూడా పర్యావరణ పరిరక్షణకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని, సింగరేణి వ్యాప్తంగా 6 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు చెప్పారు. సింగరేణి సంస్థ చేస్తున్న పర్యావరణ హిత చర్యలకు గుర్తింపుగా 2021-22వ సంవత్సరంలో కార్బన్ న్యూట్రాలిటీ కంపెనీగా సీఎం పి డి ఐ గుర్తించిందని పేర్కొన్నారు. ప్రతీ అడుగు పచ్చదనం అన్న నినాదంతో సింగరేణిలో మొక్కలు నాటే యజ్ఞాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా మొక్కలు నాటాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది వన మహోత్సవంలో మరో 2 వేల మొక్కలు నాటాలని వ్యక్తిగత లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు వివరించారు. దీంతో 20 వేల మొక్కలు నాటినట్లు అవుతుందన్నారు. కంపెనీలో ఈ ఏడాది 40 లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. అలాగే పిల్లల్లో చిన్నతనం నుంచే పర్యావరణ స్ఫూర్తిని పెంచేందుకు వీలుగా సింగరేణి పాఠశాలల్లో పర్యావరణ సిలబస్ను బోధిస్తున్నామని.. ప్రతీ క్లాస్ లోనూ గ్రీన్ కెప్టెన్లను నియమించి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందిస్తున్నట్లు చెప్పారు. తనకు అవార్డును ప్రకటించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపిన ఆయన ఈ అవార్డు సింగరేణిలోని పర్యావరణహితు లందరికీ చెందుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని పర్యావరణహిత కార్యక్రమాలు కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్టీపీసీ, ఆయిల్ ఇండియా తదితర కంపెనీల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ లో ఈపి ఆపరేటర్ ట్రైనీ - కేటగిరి-5 పోస్ట్ ల భర్తీ కొరకు వ్రాత పరీక్ష


**పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎన్.వి.కే.శ్రీనివాస్**



**భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు :** సింగరేణి సంస్థలో మణుగూరు ఏరియా లో ఖాళీగా ఉన్న ఈపి ఆపరేటర్ ట్రైనీ ( కేటగిరీ-5) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించారు. జిఎం(సెక్యూరిటీ),జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి బి.ఆర్. ధీక్షితులు పర్యవేక్షణ లో నిర్వహించిన ఈ పరీక్షా కేంద్రాన్ని డైరెక్టర్ ఆపరేషన్ అండ్ పా ఎన్.వి. కే శ్రీనివాస్ సందర్శించి పరీక్షా విధానాన్ని పరిశీలించారు. 100 ఖాళీలకు గాను డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ టెస్ట్ లో ఉత్తీర్ణులైన 828 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 826 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించారు. ఈ పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ మరియు సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుందని ఎన్.వి.కే.శ్రీనివాస్ తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు, డిజిఎం (పర్సనల్) పి.వేణు గోపాల రావు, డిజిఎం(విజిలెన్స్) వి.ఎన్.వి.ఎస్.ఆర్. శాస్త్రి, విజిలెన్స్ ఆఫీసర్ షాకీర్ మొహినుద్దీన్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, పర్సనల్ మేనేజర్ కే..ప్రకాశ రావు, డివై.పిఎం లు డి.నాగేశ్వర రావు, కే.సంతోష్ కుమార్, డివై.మేనేజర్(ఐటి) ఎన్.చంద్ర శేఖర్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శారద,ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలిదశ ఉద్యమకారులను సన్మానించిన ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి





**భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు :** 1969లో తెలంగాణ తొలి ఉద్యమానికి బీజం వేసి ఉద్యమాన్ని పెద్ద ఎత్తున నడుపిన ఆనాటి తెలంగాణ తొలిదశ ఉద్యమకారులను ఉర్దూ ఘర్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి ఘనంగా సన్మానించిచారు. ఈ సందర్భంగా నయీమ్ ఖురేషి మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం 1947లో వచ్చినప్పటికీ మన తెలంగాణకు నిజాం సర్కార్ నుంచి విముక్తి 17 సెప్టెంబర్ 1948 లో రావడం జరిగిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత తెలంగాణ చాలా నష్టపోవటం జరిగిందన్నారు. 1968 జులై 1 నాడు కేటీపీస్ పాల్వంచలో టిఆర్సి ద్వార 1400 ఉద్యోగాలున్నప్పటికి తెలంగాణ వాళ్లకు కేవలం 200 ఉద్యోగాలు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తు కృష్ణ కేటీపీస్ సాధారణ కార్మికుడు నిరాహార దీక్ష ద్వార ఉద్యమం నిర్వహించడాన్నారు. తొలత ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు, రాజకీయ నాయకులు ఉద్యమం కొనసాగించి నప్పటికీ 2012 సకల జనుల సమ్మె ద్వార మన తెలంగాణ పోరాడి సాధించున్నమ్మన్నారు. కానీ ఉద్యమకారుల కోసం గత ప్రభుత్వం ఏది చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఫించన్ 25 వేలు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలము, ఆరోగ్యశ్రీ కార్డు, ఫ్రీ బస్సు పాస్, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.


తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు TELTEL12273 తెలుగు దిన పత్రిక



# సినిమా న్యూస్




# ఇంత గ్యాప్ తో ఈ దూకుడేంది అమ్మడు?



'కేజీఎఫ్' హిట్ తో కన్నడ బ్యూటీ నిధి శెట్టి పాన్ ఇండియాలో ఫేమస్ అయిన సంగతి తెలిసిందే. రెండు భాగాలు భారీ విజయం సాధించడంతో నిధి కెరీర్కి తిరుగుండదనుకున్నారంతా. అన్ని భాషల్లోనూ అవకాశాలు తధ్యమన్నారు. కానీ అమ్మడి కెరీర్ అలా సాగలేదు. పాన్ ఇండియా సక్సెస్ ఉన్నా? పేరుకే తప్ప అవకాశాల పరంగా వెనుకబడే ఉంది. అయితే తాజాగా అమ్మడికి కేజీఎఫ్ రిలీజ్ అయిన రెండేళ్ల తర్వాత అవకాశాలు పుంజుకోవడం ఇంట్రెస్టింగ్. అవును ఇప్పుడు నిధికి వరుసగా తెలుగులో చాన్సులు అందుకుంటుంది. ఇప్పటికే 'తెలుసు కదా' అనే ఓ సినిమా చేస్తుంది. ఇది సెట్స్ లో ఉంది. ఇంతలోనే టాలీవుడ్ హంక్ రానా హీరోగా నటించనున్న కొత్త సినిమాలోనూ ఈ భామనే హీరోయిన్ గా తీసుకున్నట్లు ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం రానా హీరోగా కిషోర్ అనే కొత్త కుర్రాడు దర్శకత్వంలో ఆర్కా మీడియా వర్క్స్ ఓ సినిమా నిర్మించేందుకు రెడీ అయింది. టాలీవుడ్ లో కొందరు పేరున్న భామల్ని పరిశీలించినప్పటికీ వాళ్ల కన్నా నిధి అయితే ఆ పాత్రకు పర్ఫెక్ట్ గా సూటువుతందని దర్శకుడు భావించడంతో ఆమె ఎంట్రీ షురూ అయింది. ఇటీవలే ఆమెతో చర్చలు కూడా ముగించినట్లు చిత్ర వర్గాల నుంచి తెలుస్తోంది. నిధి అగర్వాల్ కంబ్యాక్ కి ఇది మంచి అవకాశం అని చెప్పాలి. సక్సెస్ అయితే టాలీవుడ్ నెత్తిన పెట్టుకుంది. కన్నడ పరిశ్రమ సక్సెస్ ఉన్నా? ప్రోత్సహించలేదు. కానీ టాలీవుడ్ లో పరిచయాలు పెంచుకుంటే సక్సెస్ తో పనిలేకుండా అవకాశాలు దక్కుతాయి. అయితే నటిగా మడి కట్టుకుని కూర్చుంటే మాత్రం ఛాన్సులు కష్టం. నిధి శెట్టి ఇంతవరకూ ఏ సినిమాలోనూ గ్లామర్ షో చేసింది లేదు. రొమాంటిక్ సన్నివేశాలకు, లిప్ లాక్ లకు దూరంగా ఉంది. ఓ గిరి గీసుకుని అందులోనే పనిచేసింది. కానీ టాలీవుడ్ లో అలాంటి గీతలుంటే? కష్టం. అన్ని రకాల పాత్రలకు, ఇంటిమేట్ సన్నివేశాలకు సైతం సిద్దంగా ఉంటేనే అనుకున్న అవకాశాలు వస్తాయి. మరి టాలీవుడ్ ఎంట్రీకి ముందు ఇవన్నీ ఆలోచించిందా? లేదా? అన్నది కాలక్రమంలో తెలుస్తుంది.

# అవమానంతోనే హీరోయిన్ గా మారిన మృణాల్!



సినిమాల్లోకి రావాలన్నా? సక్సెస్ అవ్వాలన్నా? ఎంతో ఫ్యాషన్ ఉంటే తప్ప సాధ్యం కాదు. ధృడమైన సంకల్ప బలం ఉంటేనే ఇక్కడ అన్ని అవరోధాలు దాటుకుని ముందుకెళ్లగలరు. సక్సెస్ అవ్వగలరు. ఎలాంటి పరిస్థితుల్లోకి సినిమాల్లోకి వచ్చినా బ్యాక్ గ్రౌండ్ లేని వారు ఇవన్నీ ఫేస్ చేయాల్సిందే. ముంబై బ్యూటీ మృణాల్ ఠాకూర్ కూడా సినిమాల్లోకి అలాగే వచ్చిన సంగతి తెలిసిందే. తొలుత బుల్లి తెరపై ఎంట్రీ ఇచ్చి అటుపై సినిమాల్లో ఒక్కో మెట్టు పైకి ఎక్కుతూ వచ్చింది. నేడు పాన్ ఇండియాలో ఫేమస్ అయింది. అయితే ఇదంతా రాత్రికి రాత్రే జరిగిపోలేదు. సినిమాల్లోకి రావాలి అన్న బీజం ఈనాటిది కాదు. చాలా ఏళ్ల క్రితమే పడింది. అందుకు ఓ బలమైన కారణం ఉందని తాజాగా ఓ ఇంటర్వ్యూలో రివీల్ చేసింది. %-%18 ఏళ్ల వయసులోనే బుల్లి తెరపై ఎంట్రీ ఇచ్చాను. నువ్వు ఇది చేయలేవని ఎవరైనా అంటే వారి మాటలను సవాల్ గా తీసుకుని దాన్ని నిరూపించడం నాకు ఓ అలవాటు. నేను కాలేజీలో ఉన్నప్పుడే నా గురించి ఓ వ్యక్తి నన్ను తక్కువ చేసి మాట్లాడాడు. అతను అన్నది తప్పు అని ఆ నాడే నిర్ణయించుకుని నిరూపించాలనుకున్నాను. ఆ క్షణమే నన్ను ఆడిషన్ వైపు నడిపించింది. అలా తొలిసారి టెలివిజన్ రంగంలోకి వచ్చి మ్యాకప్ వేసుకున్నాను. విజయాల గురించి పెద్దగా ఆలోచించను. ముందున్న ప్రయాణంపై మాత్రమే దృష్టి పెడతాను%-% అంది. అంటే మృణాల్ ని ఎవరో అవమానించారని సినిమాల్లోకి వచ్చింది తప్ప తనకు తానుగా ఇష్టపడి ఫ్యాషన్తో సినిమాల వైపు రాలేదని ఆమె మాటల్ని బట్టి తెలుస్తోంది. ఇండస్ట్రీలో ఇలాంటి భామలు చాలా మంది ఉన్నారు. డాక్టర్ కాబోయ్ యాక్టర్ అయ్యానని చెప్పిన జాబితా తీస్తే చాలా పెద్దదే ఉంటుంది. అలాగే అనుకోకుండా సినిమాల్లోకి వచ్చామని చెప్పిన సంఖ్య భారీగానే ఉంటుంది.

# మాధురి దీక్షిత్ అలా చేస్తే దేశం వీడాల్సిందే!



బాలీవుడ్ సీనియర్ నటి వివాదంలో ఇరుక్కుంది. ఓ కంపెనీకి చెందిన యాడ్ విషయంలో మాధురి తీసుకున్న నిర్ణయం వివాదాస్పదంగా మారింది. పాకిస్తాన్ సంతతికి చెందిన అమెరికన్ వ్యాపార వేత్త రెహన్ సిద్దిఖీ తన వ్యాపార సామ్రాజ్యాన్ని పెంచుకునే క్రమంలో ఓ భారీ ఈవెంట్ ప్లాన్ చేసాడు. ఆగస్టు నెలలో తన కంపెనీ ప్రమోషన్ లో భాగంగా టెక్సాస్ లో ఈవెంట్ చేస్తున్నాడు. అయితే ఈ కంపెనీ తరుపున ప్రచారం చేయడానికి మాధురీ దీక్షిత్ హాజరవుతుంది. అందకు భారతీయుల నుంచి మాధురీ దీక్షిత్ విమర్శలు ఎదుర్కుంటుంది. ఓ తప్పుడు కంపెనీకి, తప్పుడు వ్యక్తికి మాధురి దీక్షిత్ సహకరిస్తుందని నెట్టింట మండిపడుతున్నారు. దీనికి కారణం లేకపోలేదు. పాకిస్తాన్ గుఢచారి సంస్థ ఐఎస్ తో రెహన్ సిద్దీఖి సంబంధాలున్నట్లు ఆరోపణలున్నాయి. ఆయన కంపెనీలు అన్నింటినీ భారత్ బ్లాక్ లిస్ట్ లో పెట్టింది. అలాంటి వ్యక్తికి మాధురీ దీక్షిత్ ప్రచారం కోసం టెక్సాక్ వెళ్లడం ఏంటి? అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉగ్ర మూకలతో సంబంధం ఉన్న వారితో మాధురి పనిచేయడం? ఏంటి విమర్శలు గుప్పిస్తున్నారు. తక్షణం ఆమె నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేదంటే? భారత్ లో ఆమె ని బ్యాన్ చేయాలంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి భేషజాలం లేకుండా పాల్గొంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. తక్షణం ఆమె కూడా భారత్ విడిచి వెళ్లిపోవాల్సి ఉంటుందని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. మరి దీని గురించి మాధురీ దీక్షిత్ రియాక్షన్ ఎలా ఉంటుదన్నది చూడాలి. సెలబ్రిటీలపై ఇలాంటి వ్యతిరకేత వస్తే కెరీర్ పరంగా ఎలా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. గతంలో అమీర్ ఖాన్ పాకిస్తాన్ కి మద్దతుగా చేసిన వ్యాఖ్యలకు దేశ వ్యాప్తంగా ఎంతటి దుమారాన్ని రేపాయో తెలిసిందే. ఆ దెబ్బకి అమీర్ ఇప్పటికీ కోలుకోలేకపోయాడు. షారుక్ ఖాన్ మరికొంత మంది ఖాన్ లు సైతం అక్షింతలు వేయించుకున్న సందర్భాలున్నాయి.

# సమంత మళ్లీ మళ్లీ వీళ్లతోనే ఏంటో



ఫిట్నెస్ ఫ్రీక్ సమంత రూత్ ప్రభు నిరంతరం తన అభిమానులకు సోషల్ మీడియాల్లో అందుబాటులో ఉంది. చికిత్సతో అనారోగ్యం నుంచి కోలుకున్న తర్వాత తన నుంచి ఒక పెద్ద ప్రకటన వస్తుందని అంతా వేచి చూసారు. అయితే ఆ ప్రకటన ఒక వెబ్ సిరీస్ అవుతుందని, అది కూడా ఫ్యామిలీమ్యాన్ దర్శకనిర్మాతలు రాజ్ అండ్ డీకేతోనే మరోసారి పని చేస్తుందని ఎవరూ ఊహించలేదు. ఇంతలోనే వారి నుంచి ఒక ప్రకటన వెబ్ లో విపరీతంగా ఆకర్షించింది. ఫ్యామిలీమ్యాన్ 2, సిటాడెల్- హనీబన్ని వెబ్ సిరీస్ ల తర్వాత సమంతతో తిరిగి మరోసారి పని చేయడానికి రాజ్ అండ్ డీకే ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇది వారికి ముచ్చటగా మూడోసారి కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. సిటాడెల్ - హనీ బన్నీ సిరీస్ ఇంకా ఓటీటీలో రిలీజ్ కి రావాల్సి ఉంది. ఇంతలోనే సమంత మరోసారి వెబ్ సిరీస్ కి పచ్చ జెండా ఊపడం వెనక అసలు కారణమేమిటి? అంటే.. ఓటీటీ సిరీస్ లలో నటించేందుకు స్కోప్ ఎక్కువ. గ్లామర్ అంశాల కంటే నటనకు ఆస్కారం ఉంటుంది గనుక తన మొదటి ప్రాధాన్యతగా మారింది. ఇక రాజ్ అండ్ డీకే ఇప్పటికే మంచి స్నేహితులు అయ్యారు గనుక వారితో పని చేయడం అంటే సుఖంగా ఉంటుందని అభిమానులు విశ్లేషిస్తున్నారు. రాజ్ దర్శకత్వం వహించనున్న తాజా వెబ్ సిరీస్ టైటిల్ కూడా ఆసక్తిని రేకెత్తిస్తోంది. రక్తబీజ్ పేరుతో భారీ యాక్షన్ డ్రామాను వారు తెరకెక్కించనున్నారని, ఇందులో సమంత స్టంట్స్ చేస్తుందని చెబుతున్నారు. ఆసక్తికరంగా ఈ వెబ్ సిరీస్ తో ఆదిత్య రాయ్ కపూర్ ఓటీటీ రంగంలోకి తిరిగి అడుగుపెడుతున్నారు. ది నైట్ మేనేజర్ తో విజయం అందుకున్న ఆదిత్య గత ఆరు నెలలుగా రాజ్ అండ్ డీకేతో చర్చలు జరుపుతున్నాడు. తొలి వెబ్ సిరీస్ విజయం తర్వాత గత మేలో కొత్త ప్రాజెక్ట్కు తన ఆమోదం తెలిపాడు. ఇక సమంత- ఆదిత్యరాయ్ కలయికలో ఈ వెబ్ సిరీస్ రక్తి కట్టిస్తుందని భావిస్తున్నారు. ఇప్పటికే రక్తబీజ్ చిత్రీకరణకు సన్నాహాలు జరుగుతున్నాయి. భారీ యాక్షన్-ఓరియెంటెడ్ సబ్జెక్ట్ కాబట్టి సమంత, ఆదిత్య ఇద్దరూ తమ తమ పాత్రల కోసం సిద్ధమవుతున్నారు. రాజ్ డికె ది ఫ్యామిలీ మ్యాన్ 3 పనిని ముగించిన వెంటనే, ఆగస్టులో ఈ కొత్త సిరీస్ చిత్రీకరణ ప్రారంభించాలని భావిస్తున్నారు. సిటాడెల్: హనీ బన్నీలో వరుణ్ ధావన్ సరసన నటించిన సమంత ఇప్పుడు ఆదిత్యారాయ్ తో కలిసి నటించనుండడం ఆసక్తిగా మారింది. వరుసగా బాలీవుడ్ యువహీరోల సరసన సమంత అవకాశాలు అందుకుంటోంది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com